SAGAR BOREWELLS
Ph: 7981075683, 9652246869
Pro. M.Rameshbabu
Mangalagiri

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

Available Plots in Sriharipuram & Vijayawada
Call Us-
◆ 9100666208
◆ 0866-2452129

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):28 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 14-ఆదివారం20, జూన్ 2021

## శ్రీ వారిని దర్శించుకున్న సీజేఐ దంపతులు



రాజధాని వార్తలు: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్. ఎన్.వి.రమణ దంపతులు శుక్రవారం(11-06-2021) ఉదయం తిరుమల శ్రీ వారిని దర్శించుకున్నారు

◆ తిరుమల శ్రీ వారి దర్శనార్థం ఆలయ మహద్వారం వద్ద కు చేరుకున్న గౌరవ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్. ఎన్.వి. రమణ దంపతులకు తిరుపతి, తిరుమల దేవస్థానం ఛైర్మన్ గౌ. వై.వి. సుబ్బారెడ్డి, , టిటిడి ఈవో డా.జవహర్ రెడ్డి,స్వాగతం పలికారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేద పండితుల ఆశీర్వాదంతో ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు.శ్రీ వారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వాదాలతో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అనంతరం సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ దంపతులు బేడీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వెంట ఏపీ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె. లలిత కుమారి,జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర బాబు,తిరుపతి అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు, ప్రోటోకాల్ మేజిస్ట్రేట్ పవన్ కుమార్,తిరుపతి శాసన సభ్యుడు భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నారు. టిటిడి అదనపు ఈవో ధర్మారెడ్డి, సివిఎస్ఓ గోపీనాథ్ జెట్టి,తిరుపతి అర్బన్ ఎస్.పి వెంకట అప్పల నాయుడు పాల్గొన్నారు.

State Control Room
Number: 0866 2410978
Covid -Health Advisory
Helpline: 104

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu
Call us: 9440662699
RAJADHANIVARTALU.COM

Contat Chintaluru
Ayurvedic Doctor
D. Viswanath
Ph: 9032990138

# సీఎం జగన్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం

◆ వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించిన సీఎం

◆ మొత్తం రూ.2,83,380 కోట్ల రుణ ప్రణాళిక



**రాజధాని వార్తలు,** తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన 215వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్‌బీసీ) సమావేశం సోమవారం జరిగింది. వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, వ్యవసాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవెన్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణ, వ్యవసాయశాఖ కమిషనర్ హెచ్ అరుణ్‌కుమార్, సెర్ప్ సీఈవో, పి.రాజాబాబు, ఎస్ఎల్‌బీసీ, ఏపీ, కన్వీనర్ వి బ్రహ్మానందరెడ్డి, నాబార్డు సీజీఎం, సుధీర్ కుమార్ జన్నావర్‌తో పాటు వివిధ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎండీ, సీఈఓ రాజ్ కిరణ్ రాయ్, ఆర్‌బీఐ జీఎం యశోధా భాయి పాల్గొన్నారు. వార్షిక రుణ ప్రణాళికను సీఎం వైఎస్ జగన్ ఆవిష్కరించారు. మొత్తం 2.83 లక్షల కోట్లతో రుణ ప్రణాళికను రూపొందించారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, వ్యవసాయరంగానికి రూ.1.48,500 కోట్లు ఇవ్వాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. వ్యవసాయరంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టామన్నారు. రుణాల పంపిణీలో నిర్దేశించుకున్న లక్ష్యాలకన్నా అధికంగానే చేపట్టామని.. కొన్ని అంశాల్లో బ్యాంకుల సమర్థత పెరగాల్సి ఉందని సీఎం తెలిపారు.

"నాడు-నేడు కింద స్కూళ్లు, ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వ స్కూళ్లల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. విలేజ్ క్లినిక్స్, టీచింగ్ ఆస్పత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. 6 కొత్త మెడికల్ కాలేజీలను తీసుకొస్తున్నాం. ప్రతి పార్లమెంట్ పరిధిలో ఒక టీచింగ్ ఆస్పత్రి ఏర్పాటు చేస్తున్నాం. ఎంఎస్ఎంఈల కోసం రీస్టార్ట్, నవోదయ కార్యక్రమాలు చేపట్టాం. కోవిడ్ సమయంలో వాటికి చేయూతనిచ్చి నడిపించాల్సిన అవసరం ఉంది.

తొలి విడతలో 15 లక్షలకుపైగా ఇళ్లను నిర్మిస్తున్నాం. 17 వేలకుపైగా కొత్త కాలనీలను నిర్మిస్తున్నాం. కాలనీల్లో తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. వీటి కోసం సుమారు రూ.34వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మహిళా సాధికారిత కోసం అనేక చర్యలు తీసుకున్నాం.

ఆసరా, చేయూత ద్వారా మహిళలను ఆదుకుంటున్నాం. అమ్మఒడి కింద నేరుగా వారి ఖాతాల్లోనే డబ్బు జమ చేస్తున్నాం. ఈ పథకాలు మహిళా సాధికారితలో కీలకపాత్ర పోషిస్తున్నాయని" సీఎం వైఎస్ జగన్ వివరించారు.


## సీఎం జగన్‌ను కలిసిన ఏపీ అధికార భాషా సంఘం



రాజధాని వార్తలు, అమరావతి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో ఇటీవల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్షిక నివేదికను సీఎంకు సమర్పించారు. కోవిడ్%--%19 నివారణ చర్యల కోసం అధికార భాషా సంఘం తరపున రూ.5 లక్షలు విరాళాన్ని ఛైర్మన్, సభ్యులు మోదుగుల పాపిరెడ్డి, షేక్ మస్తాన్‌లు సీఎంకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఐదేళ్లపాటు అధికార భాషా సంఘమే లేదన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక అధికార భాషా సంఘం ఛైర్మన్‌ను నియమించారన్నారు. అధికారిక కార్యకలాపాల్లో తెలుగుభాష అమలుపై పర్యవేక్షణ చేయమని సీఎం జగన్ ఆదేశించారన్నారు.

● కోవిడ్ వాక్సిన్ లపై దుష్ప్రచారాన్ని ఖండిస్తూ TV 5 యాజమాన్యానికి బహిరంగ లేఖ - 2 లో

● నారా లోకేష్ లేఖ - 3 లో




Scan to connect to Rajadhani Vartlu FB Page

## జులై నెలాఖరు లోగా 4 రాష్ట్రాల్లో కరోనా ముగింపు

◆ ఏపీ, తమిళనాడు, మహారాష్ట్రల్లో కేసులు క్రమేణా తగ్గుముఖం

◆ కేరళలో ఆగస్టు 12, పశ్చిమబెంగాల్లో సెప్టెంబరు 2 నాటికి కేసుల క్షీణత

◆ 8 రాష్ట్రాల్లో కోవిడ్ వ్యాప్తిపై ఎస్ఆర్ఎం వర్సిటీ శాస్త్రీయ అధ్యయనం



రాజధాని వార్తలు, అమరావతి: కరోనా వ్యాప్తి ముగింపుపై ఇటీవల ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చేపట్టిన శాస్త్రీయ అధ్యయనం ముగిసింది. దేశంలోని 8 రాష్ట్రాల్లో కోవిడ్ ముగింపు సమయాన్ని అంచనా వేస్తూ యూనివర్సిటీ అధ్యయన బృందం స్పష్టమైన నివేదికను రూపొందించింది. యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి నారాయణరావు పర్యవేక్షణలో ఫిజిక్స్ ప్రొఫెసర్ సౌమ్యజ్యోతి బిస్వాస్‌తో పాటు కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు అన్వేష్రెడ్డి, కోగంటి హనేష్, సుహాస్రెడ్డి, సాయికృష్ణలు అధ్యయనంలో పాల్గొన్నారు. ప్రొఫెసర్ నారాయణరావు తాజా నివేదిక వివరాలను ఇటీవల ఓ ప్రకటనలో వెల్లడించారు.

ఇంతకు ముందు ఆంధ్రప్రదేశ్లో కోవిడ్ ముగింపు కాలాన్ని అంచనా వేస్తూ నివేదిక తయారు చేసిన ఈ బృందం తాజాగా దేశంలోని 8 రాష్ట్రాల్లో కోవిడ్ వ్యాప్తి ముగింపు కాలాన్ని అంచనా వేసింది. ప్రపంచ వ్యాప్తంగా వాడుకలో ఉన్న ఎస్ఐఆర్ (సస్సెక్టబుల్, ఇన్ఫెక్టెడ్ అండ్ రికవరీ మోడల్) సాయంతో ర్యాండమ్ ఫారెస్ట్ మెషీన్ లెర్నింగ్ ఆల్గారిథమ్ డేటాను బృందం తయారు చేసింది. ఇది రోగ వ్యాప్తి, వేగం, తీవ్రతతో పాటు రికవరీ వివరాలను వెల్లడిస్తుంది. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రోజువారీ కేసుల గణాంకాల తీసుకుని ఎస్ఐఆర్ పద్ధతిలో ముగింపు కాలాన్ని అంచనా వేసింది. జులై 1వ తేదీకి ఆరు రోజుల ముందు లేదా ఐదు రోజుల తరువాత కర్ణాటకలో కోవిడ్ వ్యాప్తి ముగిసే అవకాశాలున్నాయి. అదేవిధంగా జులై 13 నాటికి మహారాష్ట్రలో కోవిడ్ వ్యాప్తి ముగిసే వీలుందనీ, ఇక్కడున్న పరిస్థితుల దృష్ట్యా వారం రోజుల ముందు గానీ, వారం తరువాత గానీ ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా జులై 16 నాటికి ఆంధ్రప్రదేశ్ కరోనా వ్యాప్తి ముగింపు దశకు చేరుకుంటుందనీ, పరిస్థితులు అనుకూలించి, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తే ఈ తేదీకి 16 రోజుల ముందు లేదా 28 రోజుల తరువాత ఇది జరగవచ్చన్నారు. తమిళనాడులో జులై 26వ తేదీకి కరోనా ముగింపు ఉండవచ్చని ఈ నివేదికలో పేర్కొన్నారు.

అంతేకాకుండా ఆగస్టు 12 నాటికి కేరళలో, సెప్టెంబరు 2 నాటికి పశ్చిమబెంగాల్ లోనూ కోవిడ్ వ్యాప్తి ముగిసే వీలుంది. ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ నగరాల్లో తాము గణించిన అంచనా లెక్కలకు రెండు మూడు రోజులు అటూ ఇటుగా కోవిడ్ వ్యాప్తి తగ్గుముఖం పట్టినట్లు ఆచార్య నారాయణరావు పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో భారీ జన సందోహాలతో కూడిన కార్యక్రమాలు జరగడం వల్ల కోవిడ్ వ్యాప్తి ముగింపులో ఆలస్యం జరిగే వీలుందని ఆచార్య నారాయణరావు పేర్కొన్నారు.

SRMAP.EDU.IN

# నైపుణ్య కాలేజీలకు వేగంగా స్థల సేకరణ

◆ ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీల్లో ఏర్పాటు

◆ ఒక్కో కాలేజీ నిర్మాణానికి రూ.20 కోట్ల వ్యయం

◆ వచ్చే నెలలో శంకుస్థాపన

**రాజధాని వార్తలు, తాడేపల్లి:** ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నైపుణ్య కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. ఇందుకోసం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల వద్ద ఉన్న మిగులు భూములను సేకరించి ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ నైపుణ్య కళాశాలలను ఏర్పాటు చేయనుంది. ఒక్కో నైపుణ్య కళాశాల నిర్మాణం కోసం ఐదెకరాలు సేకరిస్తున్నట్టు ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ, సీఈవో ఎన్.బంగారురాజు చెప్పారు. 25 కాలేజీల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతులు రావడంతో జూలై నెలాఖరులోగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఒక్కో కాలేజీ నిర్మాణానికి గరిష్టంగా రూ.20 కోట్లు వ్యయం చేయడానికి అనుమతిస్తూ మే 30న ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే. వీటితో పాటు తిరుపతిలో స్కిల్ యూనివర్సిటీ, నాలుగు ట్రిపుల్ ఐటీలతో పాటు పులివెందులలో మరో నైపుణ్య కళాశాలను ఏర్పాటు చేయనున్నారు.






### కాలేజీల్లో వసతులివి...

స్థానిక పరిశ్రమలు, వాటికి అవసరమైన నైపుణ్యాలు తెలుసుకుని వాటికి అనుగుణంగా కోర్సులను రూపొందిస్తున్నారు. ఇందుకోసం పరిశ్రమల శాఖ చేపట్టిన సమగ్ర పారిశ్రామిక సర్వే నివేదికను ఏపీఎస్ఎస్‌డీసీ వినియోగించుకుంటోంది. ప్రతి నైపుణ్య కళాశాలలో ఆరు తరగతి గదులు, రెండు ల్యాబ్‌లు, వర్క్‌షాప్ నిర్వహణకు ప్రాంగణం ఉండేలా వీటిని నిర్మిస్తారు. స్థానికంగా ఉండే ఒకటి లేదా రెండు పరిశ్రమలతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కేంద్రాలను వీటిలో ఏర్పాటు చేస్తారు. ఆయా కంపెనీలకు అవసరమైన కోర్సులను ప్రవేశపెట్టి కోర్సు పూర్తికాగానే నేరుగా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటారు. ఈ కోర్సుల కాలపరిమితి మూడు నెలలు ఉండేలా చూస్తున్నారు.

APSSDC.IN
18004252422

# Electric Vehicles


Special...

About half of the world's electric vehicles are sold in China. It's the largest market in the world for EVs, buoyed by government subsidies. The main goals for these incentives / subsidies have been to reduce fossil fuel use and greenhouse gas emissions.

Now a new study in Nature Sustainability shows that by reducing air pollution, a growing fleet of EVs in the nation could also save thousands of lives. If just over a quarter of privately owned cars and a slightly larger share of commercial vehicles were electric, researchers say in the study, the cuts in air pollution could avoid almost 17,500 deaths.

What's more, "air quality and health benefits from vehicle electrification outweigh climate benefits," says K. Max Zhang of Cornell University and a co-author on the paper. An earlier study by other researchers has showed similar health benefits of EVs in the U.S..

But surprisingly, Zhang adds, "air quality benefits have never been



considered in developing incentive p rograms for EVs in China."

Transportation is one of the largest sources of pollution and greenhouse gas emissions around the world. The International Energy Agency suggests that around a third of cars would need to be electric in order to meet the Paris climate agreement, keeping the average global temperature rise to within 2°C.

The role of EVs in improving air quality has been debated though. They don't belch out emissions that lead to harmful smog and tiny particulate pollution. But they can increase emissions depending on where the electricity to charge them comes from. A majority of China's electricity comes from coal-fired power plants.For this study, Zhang, Ye Wu of Tsinghua University and their colleagues modeled two scenarios for 2030.

One imagined no EVs while the other assumed 27% of private cars and a larger share of commercial vehicles, such as public buses and light-duty trucks, are electric. They considered power generation from a mix of coal and renewables, and from just those two sources.And the petrol bikes and cars should be vanished and give up petroleum and diesel based vehicles so that there is large protection of sustainable resources.

AP government is launching Electric vehicles to the Employees that is good initiative. The people of Andhra Pradesh are an inspiration to the world at large and India in particular to protect the renewable resources thus controlling pulution.

- Kiran Kumar

# రాజధాని వార్తలు

కలం

## ప్రతిఒక్కరూ టీకా వేయించుకోవాలి

ఇపుడే 2 వ వేవ్ కరోనా వైరస్ తగ్గు ముఖం పట్టింది. రాష్ట్రంలో , దేశంలో ఆంక్షల సడలింపు మెల్ల మెల్లగా ఇస్తున్నారు. 1వ వేవ్ తరువాత ప్రజలు అమాంతం బయట తిరిగారు. రాజకీయ సభలు సమావేసాలు పెట్టారు. అనాలోచిత ప్రభుత్వ చర్యలతో ప్రజల ప్రాణాలకు గండం వాటిల్లింది. ఫలితంగా కరోనా 2వ వేవ్ తీవ్ర రూపం భారత దేశం చూడవలసి వచ్చింది. ఐతే 3 వేవ్ ద్వారా పిల్లకు కరోనా రావొచ్చని ప్రముఖ శాస్త్రవేత్తలు హెచ్చరించియున్నారు. ఐతే అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటికి వెళ్ళవలసి ఉంది. ప్రభుత్వాలు టీకా వేసే కార్యక్రం వేగం పుంజుకుంది. ఈ సంవత్సరం డిసెంబర్ నాటికీ టీకాలు వేయటం పూర్తయితే మంచిది. టీకాలు ఖచితంగా వ్యాధి సోకిన వ్యక్తి త్వరగా కోలుకునేందుకు ఉపయోగ పడతాయి. ముందుగానే వేసిన టీకా ద్వారా ఉత్పన్నమైన యాంటీ బాడీలు వ్యాధి తీవ్రతను తగ్గిస్తాయి. కచ్చితంగా ప్రతిఒక్కరూ టీకా వేయించుకోవాలి. కరోనా ఇక రాకుండా ప్రజలు కనీస జాగ్రత్తలు తీసుకోవాలి.

**కరోనా వైరస్వ్యాధి లక్షణాలు సాధారణంగా వ్యాధితీవ్రతను బట్టిపెరుగుతూ ఉంటాయి.** సాధారణంగా వచ్చే వ్యాధిలక్షణాలు 1.జలుబు, 2.జ్వరం, 3.దగ్గు, 4.తలనొప్పి, 5.అలసటగా ఉండటం ఇంకా కొన్ని వేరే లక్షణాలు కూడా రావొచ్చు. డాక్టర్ సలహా తోనే వ్యాధి నిర్ధారణ జరిపించుకోవాలి. ఈ లక్షణాలతో ఎవరైనా ఇబ్బంది పడుతుంటే ముందుగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

1) దగ్గేటప్పుడు లేదా తుమ్మేటప్పుడు ముఖానికి చేతి రుమాలు లేదా నాప్కిన్ అడ్డుపెట్టుకోవాలి
2) వీలైనంతవరకు బైటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలి
3) వ్యాధి లక్షణాల తీవ్రత పెరుగుతుంటే వెంటనే దగ్గరలో ఉన్న ఐసోలేషన్ కేంద్రానికి వెళ్ళాలి

**కరోనా వైరస్వ్యాపించ కుండా తీసుకోవలసిన జాగ్రత్తలు:** ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి ఏ వ్యాధి సంక్రమిస్తుంది, కనుక వీలైనంత దూరం పాటించడం శ్రేయస్కరం. కరోనా వైరస్ సంక్రమించిన వ్యక్తి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు, ఆ తుంపర్ల ద్వారా వైరస్ సంక్రమిస్తుంది. కనుక తుమ్మినప్పుడు , దగ్గినప్పుడు చేతిరుమాలు లేదా నాప్కిన్ అడ్డుపెట్టుకోవడం ద్వారా ఏ వ్యాధి సంక్రమణను అరికట్టవచ్చు. వైరస్ ఉన్న వ్యక్తి నోటినుండి వచ్చిన తుంపరలు ఏదైనా వస్తువుపై పడిన , ఆ వస్తువుని ఆరోగ్యమైన వ్యక్తి తాకడం ద్వారకుడా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. కనుక వీలైనంత వరకు ఏదైనా వస్తువుని తాకిన చేతులతో ముఖాన్ని, నోటిని మరియు ముక్కుని తాకడం వంటివి చేయకూడదు.
కరోనా వైరస్బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు తీసుకోవలసినజాగ్రత్తలు: చేతులను వీలైనన్ని సార్లు సబ్బుతో లేదా శానిటైజర్ లిక్విడ్ తో కడుక్కోవాలి. మొహాన్ని, నోటిని మరియు ముక్కుని చేతులతో తాకడం వీలైనంతగా తగ్గించాలి. జ్వరం, దగ్గు మరియు జలుబుతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండడం మంచిది. షేక్ హ్యాండ్ ఇవ్వడం మరియు స్పర్శతో కూడిన ఎటువంటి పలకరింపులైన తగ్గించడం మంచిది. జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సంచరించకుండా జాగ్రత్తలు వహించడం మంచిది.

**కరోనా వైరస్వ్యాధి గుర్తించడానికి వైద్యులు చేస్తున్న సూచనలు:** శారీరక పరీక్షలు, రక్త పరీక్షలు, కఫం మరియు శ్వాస సంభందిత సమస్యల నిర్ధారణ పరీక్షలు.

**కరోనా వైరస్వ్యాధి చికిత్సలు:** కరోనా వైరస్ కి కచ్చితమైన చికిత్స విధానాలు అందుబాటులో లేనప్పటికీ, క్రింద పేర్కొన్న మార్గాల ద్వారా వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు, రోగికి జ్వరం మరియు దగ్గు, జలుబు సంభందిత మెడిసిన్ ఇవ్వడం, ఇంకా ఏమైనా అత్యవసర పరిస్థితులలో వైద్యుల స్టెరాయిడ్స్ లాంటి మందులు లాంటివి ఇవ్వటం. ఇతర మెడికల్ ప్రోటోకాల్ పాటించటం. వీలైనంత ఎక్కువ సమయం శరీరానికి విశ్రాంతి ఇవ్వడం. వీలైనంత ఎక్కువగా నీటిని సేవించడం

# కోవిడ్ వాక్సిన్ లపై దుష్ప్రచారాన్ని ఖండిస్తూ TV5 యాజమాన్యానికి బహిరంగ లేఖ...

## అయ్యా !

మీ ఛానల్ లో గడచిన రెండురోజులలో కరోనా పై జరిపిన ఒక చర్చకు సంబంధించిన 5 ని ల .14 సె.ల నిడివిగల వీడియో ఒకటి సామాజిక మాధ్యమాలలో బాగా వైరల్ అయ్యింది . ఆ చర్చకు సమన్వయకర్తగా సాంబశివరావు చర్చలో ఉన్నారు. చర్చలో కెమికల్ ఇంజనీర్ మల్లిక్ పరుచూరి, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

ఈ చర్చ లో కోవిడ్ వేరియాన్ట్స్ గురించి, వాక్సిన్ ల ఎఫికేసీ గురించి అవాస్తవాలను, అబద్ధాలను, అర్ధ సత్యాలను చెప్పి ప్రజలను గందరగోళ పరిచారు. మూడవ వేవ్ గురించి చేసిన బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు కూడా ప్రజలను భయాందోళనలకు గురిచేశాయి.

**1. కెమికల్ ఇంజనీర్ చెప్పిన 1వ అవాస్తవం:**

ఇజిబిఐ-IGBI సైంటిస్టు డాక్టర్. వినోద్ స్కారియా మెడ్ ఆర్ క్సివ్ -MedRxiv లో అప్లోడ్ చేసిన కొత్త పేపర్ లో కోవిషీల్డ్, కోవాక్సిన్ రెండు డోసులు తీసుకున్న వారిలో కూడా కోవిడ్ వస్తుంది. వాళ్ళ ఆర్టీపిసిఆర్ RTPCR శాంపిల్స్ సిటి వాల్యూస్ -Ct values (cycle threshold) దారుణంగా పెరుగుతున్నాయి. దీనివలన కొద్దిపాటి లక్షణాలు ఉన్నా కూడా శరీరం దారుణమైన స్థితిలో కుళ్ళిపోతుంది . అవకాశం (గ్యాప్) ఇవ్వకుండా కుళ్ళ బెట్టేస్థది.లోపల కుళ్ళిపోయిందని బయటకు తెలిసేటప్పటికే, తర్వాత రోజే వెంటిలేటర్ ఎక్కాల్సివస్తుంది.

● **వాస్తవం :**

మెడ్ ఆర్ క్సివ్ - MedRxiv లోఅప్లోడ్ చేసిన స్టడీ పేపర్ యొక్క Variants of concern responsible for SARS-COV-2 Vaccine breakthrough infections from ఇండియా". మార్చి 28 వ తేదీ 2021 నుండి ఏప్రిల్ 30 వ తేదీ 2021 వరకు జరిగిన ఈ స్టడీ ని ఏయిమ్స్ - AIIMS న్యూఢిల్లీ సి యస్ ఐ ఆర్ CSIR ఐ జి ఐ బి IGIB వారు సంయుక్తంగా చేశారు. వాక్సిన్ ఒక డోస్ , రెండు డోస్లు వేయించుకున్న తర్వాత కోవిడ్ లక్షణాలు ఉండి, స్వచ్ఛందంగా ఆసుపత్రికి వచ్చిన వారి నుండి శాంపిల్స్ తీసుకొని, 36 శాంపిల్స్ కు జెనెటిక్ పరీక్షలు చేశారు. అందులో 63.9% కోవిడ్ డెల్టా వేరియాన్ట్స్ కాగా , మిగిలినవి కప్పా వేరియంట్స్, యు కె వేరియంట్స్, ఇతర వేరియంట్స్ లు. వీరిలో రోగనిర్ధారణ సమయంలో వైరల్ లోడ్ ఎక్కువగా ఉంది. ( ఒక డోస్ వాక్సిన్ తీసుకున్నా (లేక) రెండు డోసులు తీసుకున్నా సరే , కోవిషీల్డ్ అయినా.. కోవాక్సిన్ అయినా ) జ్వరం తీవ్రత, వాక్సిన్ తీసుకోని రోగులలో వలే 5 నుండి 7 రోజులు ఉంది. తరువాత మాత్రం ఈ స్టడీ గ్రూప్ లోని వారికి ఎవ్వరికీ రోగ తీవ్రత పెరగటం లేదు ( అనగా పరీక్షలలో బయోమార్కర్స్ (biomarkers / inflammatory మార్కర్స్) సాధారణంగా (stable ) గానే ఉన్నాయి. ఎటువంటి మరణాలు సంభవించలేదు.

● అదే పరిశోధనా పత్రంలోని 5 వ పేజీ లో స్టడీ పీరియడ్ సమయంలో ఢిల్లీ లో ఏ కోవిడ్ వేరియంట్స్ అయితే అత్యధికంగా వ్యాప్తిలో ఉన్నాయో , అవే వాక్సిన్ వేయించుకున్నవారికి కూడా వచ్చాయి. ( ఏప్రిల్ నెల 2020 లో ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం , ఢిల్లీ లో 60% పైగా కోవిడ్ కేసులు ' డెల్టా వేరియంట్స్,' వలనే వచ్చాయి ).

● **పరిశోధనా పత్రం లోని వాస్తవాలు ఇలా ఉంటే...**

TV5 చర్చలో ' కెమికల్ ఇంజనీర్ " కొద్దిపాటి లక్షణాలు ఉన్నా కూడా శరీరం దారుణమైన స్థితి లో కుళ్ళిపోతుంది. సమయం ఛాన్స్ (gap) ఇవ్వకుండా కుళ్ళ బెట్టేస్థది. లోపల కుళ్ళిపోయిందని బయటకు తెలిసేటప్పటికే , పడిన తర్వాత రోజే వెంటిలేటర్ ఎక్కాల్సివస్తుంది " అని చెప్పడం బుద్ధిపూర్వకంగా అసత్య ప్రచారం చేసి, శాస్త్రీయ విషయాలను వక్రీకరించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కాదా !?

ఎందుకంటే శరీరంలోపల కుళ్ళిపోవటం అంటే 'నెక్రోసిస్ జరిగి రోగి తీవ్రమైన సెప్సిస్ లోకి వెళ్తారు. తద్వారా తీవ్రమైన అనారోగ్యం వచ్చి, బిపి పడిపోయి , శ్వాసతీసు కోవడం కష్టమయ్యి , రక్త పరీక్షలలో ఎన్నో మార్పులు సంభవిస్తాయి. తీవ్రమైన సెప్సిస్ వచ్చిన వారిలో 70% పైగా మరణాలు ఉంటాయి. కానీ ఆయన చెప్పినట్లు శరీరం లోలోపల కుళ్ళిపోతే, స్టడీ గ్రూప్ లో ఒక్క మరణం లేదు ! ఒక్క రక్త పరీక్షలో కూడా మార్పు లేదు.

● నిజంగా వాక్సిన్ పనిచేయకపోతే... స్టడీ లో బయోమార్కర్స్ ఎందుకు పెరగలేదు ? ఎందుకు మరణాలు లేవు ?.

**2. కెమికల్ ఇంజనీర్ చెప్పిన 2వ అవాస్తవం : డెల్టా వేరియంట్స్ పై ఏ వాక్సిన్ పనిచేయదు**

● **వాస్తవం :** వాస్తవాల వివరణ లోకి వెళ్ళే ముందు, ప్రపంచ ఆరోగ్యసంస్థ వాక్సిన్ల యొక్క ఎఫికేసీ, ఎఫెక్టివ్నెస్ నిర్వచనాల గురించి స్థూలంగా అర్ధం చేసుకోవాలి .

ఎఫికేసీ అంటే "పరిశోధనా సమయం లో వాక్సిన్ తీసుకున్న ఎంత శాతం మంది కి వ్యాధి సోకలేదు" అని చెప్తుంది. వాక్సిన్

ఎఫెక్టివ్నెస్ అంటే "సాధారణ పరిస్థితులలో (పరిశోధనలలో కాకుండా) వాక్సిన్ తీసుకున్న వారికి ఎంతమందికి వ్యాధి సోకలేదు".

A. ఇందులో ఒక్క వ్యాధి సోకడమే కాకుండా, ఆరోగ్య వ్యవస్థలు / ప్రభుత్వాల ప్రాధాన్యతలు అయినంటువంటి తీవ్రమైన వ్యాధి రాకుండా ఉండటం, ఆసుపత్రిలో జాయిన్ అవ్వాల్సిన పరిస్థితి రాకుండా ఉండటం, మరణాలు సంభవించకుండా ఉండటం లాంటివి కూడా పరిగణలోకి తీసుకుంటారు.

B. మనందరి అనుభవం - మనందరం మన ఇళ్ళల్లో ఉన్న చిన్న పిల్లలకు టీకాలు ( వాక్సిన్ లు ) వేయిస్తున్నాము. పోలియో చుక్కలు యొక్క ఎఫికేసీ-90% మాత్రమే, మిసిల్స్ వాక్సిన్ యొక్క ఎఫికేసీ 85% మాత్రమే. అయినా మనమందరం క్రమం తప్పకుండా మన పిల్లలకు టీకాలు వేయిస్తున్నాము. 90% మాత్రమే ఎఫికేసీ ఉన్న వాక్సిన్ని అందరికీ వేయించి, మన దేశం నుండే పోలియో నే లేకుండా చేశాము. 95% %వటటఅఝఎఎ% ఉన్న మశూచి వాక్సిన్ తో , మశూచి అనే వ్యాధి భూమి మీద లేకుండా చేయగలిగాము. దీనికి కారణం 80% మంది కన్నా ఎక్కువమందికి టీకాలు వెయ్యడం ద్వారా , %నవతీన% (సామూహిక) ఇమ్యూనిటీ వచ్చి వైరస్ ఒకరి నుండి ఇంకొకరికి సంక్రమించడం గణనీయంగా తగ్గిపోయి, వ్యాధులు కనుమరుగవటమో (లేక) బాగా తక్కువ మందికి రావటమో జరుగుతుంది. ఇది మన జీవిత కాలంలో, మనందరం అనుభవంతో తెలుసుకున్న విషయం.

అదే 60% లోపు ఎఫికేసీ ఉన్న బీసీజీ , ఫ్లూ వాక్సిన్ లు, వ్యాక్సిన్ తీసుకున్న వారిలో ఆయా వ్యాధుల యొక్క తీవ్రతను, ఆసుపత్రిలో జాయిన్ అవ్వాల్సిన అవసరాన్ని, మరణాల సంఖ్యను గణనీయం గా తగ్గించాయి.

**C. 'డెల్టా వేరియాన్ట్స్ పై ఏ వాక్సిన్ పనిచేయదు' అన్న అవాస్తవం పై వివరణ-**

● పూణే లోని జాతీయ వైరాలజి సంస్థ, ఐ సి యమ ఆర్ , భారత్ బయోటెక్ సంయుక్తంగా చేసిన పరిశోధనలో తేలిందేమిటంటే.... కొవాక్సిన్ టీకా డెల్టా వేరియాన్ట్స్ పైన , సౌత్ ఆఫ్రికన్ వేరియాన్ట్స్ పైన సమర్ధవంతం గా పనిచేస్తుందని, ఈ విషయంలో మరింత క్రియాత్మక వివరణాల కోసం, ఇంగ్లాండ్ లో జరిగిన పరిశోధనల ఫలితాలను చూద్దాము.

పబ్లిక్ హెల్త్ ఇంగ్లాండ్ వారు 22/05/2021 న వారు డెల్టా వేరియాన్ట్స్ పై ఫైజర్ వాక్సిన్ , అస్త్రజానీకా వాక్సిన్ ల యొక్క ఎఫెక్టివ్ నెస్ గురించి 05/04/2021 నుండి 16/05/2021 వరకు 1,054 మంది పై జరిగిన పరిశోధనా ఫలితాలను విడుదల చేశారు. అందులో "ఫైజర్ వాక్సిన్ రెండు డోసులు వేసుకున్న వారిలో 88% మందిలో రోగలక్షణాలతో కూడిన డెల్టా వేరియాన్ట్స్ ఇన్ఫెక్షన్ రాకుండా కాపాడుతుంది అని బీ అదే అస్త్రజానీకా వాక్సిన్ అయితే 66% మందిలో రోగలక్షణాలతో కూడిన డెల్టా వేరియాన్ట్స్ ఇన్ఫెక్షన్ రాకుండా కాపాడుతుంది అని చెప్పారు. ఒక్క డోస్ వాక్సిన్ వేసుకున్న వారిలో 33% మందిలో మాత్రమే ఇన్ఫెక్షన్ ను నివారించగలుగుతున్నాయి...అని చెప్పారు.

దీనివలన అస్త్రజానీకా వాక్సిన్ రెండు డోసుల మధ్యగల సమయాన్ని తగ్గించాలన్న చర్చ మొదలయ్యింది.

D. ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్స్టిట్యూట్ , లండన్ వారు 250 మంది పై చేసిన ఒక పరిశోధన లాన్సెట్ మెడికల్ జర్నల్ లో ప్రచురితమైంది . ఇందులో రెండు వాక్సిన్ డోసులు తీసుకున్న వారిలో, డెల్టా వేరియాన్ట్స్ కి వ్యతిరేకం గా యాంటీబోడీ లు 6 రెట్లు తక్కువ స్థాయిలో ఉన్నాయి అని చెప్పారు. ఈ పరిశోధనలో వాక్సిన్ ఎఫికేసీ ను చూడటానికి సర్రోగేటివ్ పరీక్షగా యాంటీబాడీ లెవెల్స్ లను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారు, అంటే స్టడీ లోని వారికి వాస్తవానికి వ్యాధి లక్షణాలు వచ్చాయా? లేదా ? , ఎంత తీవ్రత ఉంది? ఆసుపత్రిలో జాయిన్ అవ్వాల్సిన అవసరం ఉన్నదా? లేదా ? లాంటి అతిముఖ్యమైన అంశాలు వారి పరిశోధనలో ... పరిగణలోకి తీసుకోలేదు.

● దీనిపై ఆ స్టడీ గ్రూప్ లోని ప్రిన్సిపల్ సైంటిస్టు ఎమ్మా సి .వాల్ ఈ విధంగా చెప్పారు "యాంటీబోడీ లెవెల్స్ ఆధారంగా వాక్సిన్ యొక్క ఎఫక్టీవ్న్ ను నిర్ధారించలేము. దీనికి మనుషులపై పరిశోధనలు ( ప్రోస్పెక్టీవ్ పోపులేషన్ స్టడీస్ ) జరగటం ఎంతో అవసరం . తక్కువ యాంటీబోడీ లెవెల్స్ ఉన్నా కూడా , వాక్సిన్స్ కోవిడ్ నుండి రక్షించగలవు ".

**3. కెమికల్ ఇంజనీర్ చెప్పిన 3 వ అవాస్తవం : సౌత్ ఆఫ్రికా వేరియాన్ట్స్ పై పెద్ద పెద్ద ఫైజర్ వాక్సిన్ లు కూడా పనిచేయకుండా పోయాయి, కోవిషీల్డ్ 10% మాత్రమే పనిచేస్తుంది.**

● **వాస్తవం :**
'ఖతార్' దేశం లో వచ్చిన 2 వ వేవ్ , మూడవ వేవ్ లలో సుమారు 50 % కేసులు సౌత్ ఆఫ్రికన్ వేరియాన్ట్స్ (B.1.351) , 44.5% యూ కే వేరియాన్ట్స్ (B.1.1.7). ఆ దేశంలో డిసెంబర్ 21 వ తేదీ 2020 నుండి ఫైజర్ వాక్సిన్ వేస్తున్నారు, మార్చి 31 వ తేదీ 2021 తేదీ వరకు అర్హత కలిగిన వారిలో సుమారు 33% మంది టీకా వేయించుకున్నారు ( ఇందులో 59% మంది ఒక డోస్ , 41% మంది రెండు డోసులు). సౌత్ ఆఫ్రికన్ వేరియాన్ట్పై ఫైజర్ వాక్సిన్ 75% ఎఫెక్టివ్ నెస్ తో పని చేసింది. సౌత్ ఆఫ్రికన్ వేరియాన్ట్స్ తో కోవిడ్ తీవ్రమైన లక్షణాలు రాకుండా , క్రిటికల్ స్టేజ్ రాకుండా , మరణాలు సంభవించకుండా నిరోధించడంలో ఫైజర్ వాక్సిన్ 97.4% ఎఫెక్టివ్ నెస్ కనబరిచింది . (ఈ స్టడీ రిపోర్ట్ నే జె యం అనే మెడికల్ జర్నల్ లో ప్రచురితమైంది.

**వాస్తవం ఇలా ఉంటే ప్రజలను భయభ్రాంతులను చేయటానికి , వారిని తప్పుదోవ పట్టించడానికి సౌత్ ఆఫ్రికన్ వేరియాన్ట్స్ పై వాక్సిన్లు పనిచేయవు అని చెప్పడాన్ని ఏమంటారు ?**

**ఇది బుద్ధిపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించడం కాదా ??**

వాక్సిన్ లు వేయించుకున్నవారిలో కోవిడ్ ఇన్ఫెక్షన్ రావటం గురించి సి డి సి ,యూయస్ఏ వారు 01/01/2021 నుండి 30/04/2021 వరకు దేశవ్యాప్తంగా వచ్చిన కేసులన్నింటినీ పరిశోధించి , క్రోడీకరించి రిపోర్ట్స్ ఇచ్చారు.

**రిపోర్ట్ లోని రెండు ముఖ్యమైన అంశాలు:**

1. 30/04/2021 వరకు అమెరికా లో 10 కోట్ల 11 లక్షల మందికి వాక్సిన్లు వేశారు. వారిలో 10,262 మందికి వాక్సిన్ బ్రేక్ త్రూ ఇన్ఫెక్షన్స్ ( అనగా రెండు డోసుల వాక్సిన్లు వేసుకొన్న 15 రోజుల తర్వాత ) వచ్చాయి. లక్షణాలు లేని వారు, కొద్దిపాటి లక్షణాలు ఉన్నవారు కోవిడ్ పరీక్షకు వచ్చిఉండకపోవచ్చు. అందువలన ఈ సంఖ్య కొద్దిగా తక్కువగా ఉంది . ఈ 10,262 మందిలో 2% మంది ( అనగా 160 మంది ) మృతువాత పడ్డారు , వీరి సగటు వయస్సు 82 సంవత్సరాలు.

2. యాప్ డి ఏ అనుమతించిన వాక్సిన్ లు చాలా ఎఫెక్టివ్ గా పనిచేసేవే, అయినా పాపులేషన్ ఇమ్యూనిటి (సామూహిక రోగనిరోధక శక్తి) రాకముందు, వాక్సిన్ బ్రేక్ త్రు ఇన్ఫెక్షన్ లు ఉండటం అనేది ఒక సాధారణ మైన విషయం. వాక్సినేషన్ మరింత పెరిగి, ప్రజలలో ముందు సూచించిన స్థాయికి వాక్సినేషన్ జరిగినప్పుడు ... వైరస్ ఒకరి నుండి మరొకరికి సంక్రమించడం ఆగిపోతుంది . తద్వారా వాక్సిన్ బ్రేక్ త్రు ఇన్ఫెక్షన్స్ ఆగిపోతాయి .

**4. కెమికల్ ఇంజనీర్ చెప్పిన 4 వ అవాస్తవం : డెల్టా వేరియాన్ట్స్ పైన , సౌత్ ఆఫ్రికా వేరియాన్ట్స్ అనే కొత్త వేరియాన్ట్స్ పైన ఈ వాక్సిన్లు ఏవీ పనిచేయవు. కావున 35,000 కోట్ల రూపాయలు ఈ పనికిరాని వాక్సిన్ల పై ఖర్చు పెట్టడం మానెయ్యండి.**

**వాస్తవం :**

డెల్టా వేరియాన్ట్స్ పైన , సౌత్ ఆఫ్రికా వేరియాన్ట్స్ పైన వివిధ వాక్సిన్ల పనితీరును పూర్తి ఆధారాలతో పైన వివరించాను, సంబంధిత పరిశోధనా పత్రాలు కూడా %జూఎట% ల లో ఉన్నాయి.

**వేరియన్స్ , వాక్సినేషన్ కు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ విధంగా చెప్పింది...**

Covid-19 పై మనం చేస్తున్న యుద్ధంలో వాడుతున్న ఆయుధాలలో ' వాక్సిన్' అత్యంత కీలకమైనది. వీటిని వాడటం వలన ప్రజారోగ్యంలోను , ప్రజల ప్రాణాలను కాపాడటంలోను స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నాయి. క్రొత్త వేరియాన్ట్స్ గురించిన సందేహాలతో , జరుగుతున్న వాక్సినేషన్ ను ఆపకూడదు. ఒక వేళ క్రొత్త వేరియాన్ట్స్ పై వాక్సిన్ ల ఎఫెక్టివ్ నెస్ తక్కువగా ఉన్నా కూడా, వాక్సినేషన్ కార్యక్రమాన్ని కొనసాగించాలి. వాక్సిన్ లో మార్పుల కోసం ప్రయత్నిస్తూనే, మన చేతిలో ఉన్న అమూల్యమైన ఆయుధం అయినటువంటి వాక్సిన్లను ఉపయోగించుకోవాలి."

"మరిన్ని క్రొత్త వేరియాన్ట్స్ రాకుండా నివారించాలంటే , వాక్సినేషన్ మరింత త్వరగా...మరింత ఎక్కువమందికి చేరేవిధంగా ఉండాలి . అలా చేస్తే ప్రజలు వైరస్ బారినపడటం తగ్గుతుంది, క్రొత్త వేరియాన్ట్స్ యొక్క బెడద తగ్గుతుంది. కారణం, ఎక్కువమంది ప్రజలు వాక్సినేషన్ చేయించుకుంటే, సమాజంలో వైరస్ ఒకరి నుండి మరొకరికి సంక్రమించడం ఆగిపోతుంది, తద్వారా ఉత్పరివర్తనం ( మ్యుటేషన్ ) జరిగే ఆస్కారం చాలా వరకు తగ్గిపోతుంది."

( %url: who.int/news-room/feature-stories/detail/the-effects-of-virus-variants-on-Covid-19-vaccines).

## విన్నపం :

● ప్రజలందరికీ వాక్సినేషన్ అందించడం ద్వారా ఈ కోవిడ్ వైరస్ దాడి నుండి ( 3 వ / 4 వ /5 వ వేవ్ ల ) నుండి దేశాన్ని కాపాడాలన్న సదుద్దేశంతో సుప్రీం కోర్టు ఎంతో తెగువను ప్రదర్శించింది. అందుకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా ప్రతిస్పందించి, దేశంలోని ప్రజలందరికీ ఉచితంగా వాక్సిన్ అందించడం... కేంద్ర ప్రభుత్వం తన భాధ్యతగా స్వీకరించింది. ఇటువంటి పరిస్థితులలో, బుద్ధిపూర్వకం గా, వాక్సినేషన్ కు వ్యతిరేకంగా అసత్యాలను %--% అబద్ధాలను %--% కల్పితాలను చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించేవారికి మీ ఛానెల్ వేదికగా మారటం చాలా బాధాకరం. ఆ చర్చాకార్యక్రమానికి సంబందించిన వీడియో లు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి.

● వాక్సినేషన్ అనేది ప్రజలు స్వచ్ఛందంగా చేయించుకునేది. అవికూడా సామూహిక రోగ నిరోధకశక్తి ( హేర్డ్ ఇమ్యూనిటి ) స్థాయికి రావాలంటే 70% పైగా జనాభా కు వాక్సినేషన్ జరగాలి . వాక్సిన్ గురించి తప్పుడు స,మాచారం ఇవ్వటం వలన , ప్రభుత్వాలు ఉచితం గా వాక్సిన్ ఇచ్చినా సరే, ప్రజలు ముందుకురారు. ఇందుకు ఎన్నో ప్రాంతాల, దేశాల అనుభావాలే ఉదాహరణలు గా చెప్పవచ్చు.

● మీరు ఇటువంటి చర్చా కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు... మరింత బాధ్యతాయుతంగా వ్యహరించాలి. హైదరాబాద్ లోని సీసీఎంబీ లో పనిచేసిన నిపుణులనో , జెనెటిక్స్ రంగంలో అనుభవం ఉన్నవారిని లేదా ఎపిడెమియాలోజిస్ట్ లను , డబ్ల్యూహెచ్ఓ లో వివిధ వాక్సిన్ ప్రోగ్రామ్స్ లో పనిచేసిన అనుభవం ఉన్నవారినో... చర్చలో పాలుపంచుకొనేటట్లుగా చూడండి. దయచేసి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు. రాజకీయ చర్చలకు, వాక్సినేషన్ గురించిన చర్చలకు చాలా వ్యత్యాసం ఉంది. ఈ వ్యత్యాసాన్ని గ్రహించి... మరింత బాధ్యతగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నాము.

– డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్,
DNB (Gen.Med), MRCP (UK)

## గెలుద్దాం !!



ఓటమిని మన దరి
చేరనీయనంతగా
ప్రకృతిని పరిహసించిన
అనైరికతకు పాఠం నేర్పుతూ

రాజకీయపు చెదలను
నివారించే సాధనాలను
సమకూర్చుకుంటూ

మృతకణం మ్రోగిస్తున్న
మృత్యుఘంటికలకు చరమగీతమెలా
పాడాలో నేర్చుకుంటూ

తెలిసీ తెలియక తప్పులెన్ని చేసినా
బిడ్డను అక్కున జేర్చుకున్న తల్లిలా

పర్యావరణమెప్పుడూ పచ్చనిదే
ప్రాణవాయువుల సేదదీర్చు పుడమిగా

మనిషిగా మారదాం మానవత్వాన్ని
చాటుతూ

మన సహజ వనరులను
కాపాడుకుంటూ గెలుద్దాం..!!

మంజు.వై.

**● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి.అంజాద్ బాష**

కడప: కడప నగరాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి.అంజాద్ బాష పిలుపునిచ్చారు. శనివారం స్థానిక 20 వ డివిజన్ పరిధిలోని రాజీవ్ మార్గ్ నాలుగు రోడ్ల కూడళ్ల వద్ద రూ. 3.80 కోట్లతో నూతన రోడ్ల విస్తరణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాష,నగర మేయర్ కె.సురేష్ బాబులతో కలసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్ బి. అంజద్ బాష మాట్లాడుతూ కడప నగరాభివృద్ధిలో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రాజీవ్ మార్గ్ (ట్యాంక్ బండ్) రోడ్ల విస్తరణ, సుందరీకరణ పనులకు నేడు భూమి పూజ చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి జిల్లా అభివృద్ధి విషయంలో ఎంతో కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కడప నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతామన్నారు.

– ప్రవీణ్ కుమార్ , కడప

యర్రబాలెం : యర్రబాలెం కొండ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు రూరల్ యస్ ఐ లు ఏడుకొండలు, శ్రీనివాసరెడ్డి వారి సిబ్బందితో ఆకస్మిక దాడి చేసి ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి 4100/- డబ్బు ను స్వాదీనపర్చుకొని పి యస్ కు తరలించారు.

● **మందు బాబులకు అడ్డాగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణం**

● **పర్యవేక్షణ లోపమే అసలు శాపం**

మంగళగిరి: మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణం మందు బాబులకు నిలయంగా మారింది.వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట గల రైతు బజార్ వెనుక రాత్రుళ్లు ఆకతాయిలు గ్రూపులు గా చేరి మద్యం జీవిస్తున్నారు.ఖాళీ మద్యం బాటిళ్లు,బీరు సీసాలను ప్రక్కనే ఉన్న నివాస గృహాల్లోకి విసురుతున్నారని పేర్కొంటూ, స్థానికులు ఆందోళన చెందుతున్నారు..నిత్యం ఇక్కడ కొందరు చేరి అసాంఘిక కార్యకలాపాలు,అల్లర్లకు పాల్పడుతున్నారని అంటున్నారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణ నిర్వహణపై మార్కెట్ కమిటీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపటంతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు పై దృష్టి పెట్టాలి.పోలీసులు సైతం ఈ ప్రాంతంలో నిత్యం గస్తీలు తిరుగుతూ,అసాంఘిక శక్తుల ఆట కట్టించకపోతే పరిస్థితి పెచ్చు మీరే ప్రమాదం లేకపోలేదు.

# లే-అవుట్ పరిశీలన- ఆర్కే

తాడేపల్లి అమరారెడ్డి నగర్ ప్రాంతంలో ఇరిగేషన్ భూములు ఆక్రమించుకొని ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేద ప్రజల నివాసాల కోసం ఏర్పాటు చేసిన లే-అవుట్ ను గుంటూరు జిల్లా కలెక్టర్ గారు, మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే , RDO, DWAMA PD, హౌసింగ్ PD , MTMC కమిషనర్ తదితర MTMC అధికారులు కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి గారు పేద ప్రజలకు అన్యాయం జరగకూడదని 2 సెంట్ల స్థలాన్ని కేటాయించి, ఇల్లు నిర్మాణానికి డబ్బులుకుడా ఇవ్వటం అనేది చాలా గొప్ప విషయం అని అందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు...

అలాగే ఈ లే అవుట్ నేషనల్ హైవేకి 2 లేదా 2.5 కిలోమీటర్ల దగ్గిరలో ఉండటం, మెయిన్ రోడ్డు 40 అడుగుల వెడల్పు, ఇంటర్నల్ రోడ్లు 30 అడుగుల వెడల్పుతో, అంగన్వాడీ, స్కూల్, పార్కు వంటి సౌకర్యాలతో ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ఇందుకు రెవిన్యూ, కార్పొరేషన్, హౌసింగ్ డిపార్ట్మెంట్ల వారు చాలా సహకరించారని అన్నారు...లేఅవుట్ ఫైనల్ స్టేజిలో ఉందని,

ఒక వారం రోజుల వ్యవధిలో 289 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరుగుతుందని



ఎమ్మెల్యే తెలియజేసారు...

# హెూమ్ లోన్, వ్యక్తిగత రుణాల కోసం సిబిల్ స్కోర్ ఎంత ఉండాలి?

డెస్క్: సీజన్స్‌తో, సంక్షోభాలతో, సమస్యలతో సంబంధం లేకుండా డబ్బు అవసరమైన వారిని ఆదుకునేది ఏదైనా ఉందా అంటే అవి బ్యాంకులు అనే చెప్పుకోవచ్చు. ఎందుకంటే చిన్న చిన్న అవసరాల నుంచి మొదలుకుని పెద్ద పెద్ద అవసరాల వరకు, పెళ్లి లాంటి శుభకార్యాలు మొదలుకుని ఇంట్లో ఏదైనా వస్తు సామాగ్రి కొనుగోలు కోసం బ్యాంకులు పర్సనల్ లోన్ ఇస్తాయి. అలాగే, కొత్త ఇల్లు కొనుక్కోవాలి అన్న హెూమ్ లోన్ పేరుతో బ్యాంకలు రుణాలు అందిస్తాయి. అయితే, ఇలా ధరఖాస్తు చేసుకున్న రుణాలను బ్యాంకులు తొందరగా ఆమోదించాలంటే సిబిల్ స్కోర్ మంచిగా ఉండాలి. అందుకే ఏదైనా లోన్ కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా సిబిల్ స్కోర్ గురుంచి ముందుగా తెలుసుకోవాలి.

సిబిల్ అనే పదానికి పూర్తి పేరు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్. మీ ఆర్థిక పరిస్థితి ఏంటని తెలుసుకునేందుకు ఉపయోగించే పద్ధతినే సిబిల్ స్కోర్ అంటారు. గతంలో మీరు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించిన తీరు, మీ క్రెడిట్ కార్డు బిల్లులను తిరిగి చెల్లించిన తీరు, తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించడంలో ఎప్పుడైనా విఫలమయ్యారా? మీరు ఇచ్చిన చెక్ ఎప్పుడైనా బౌన్స్ అయిందా ? అనే అంశాల ఆధారంగా ఈ సిబిల్ స్కోర్ నిర్ణయిస్తారు. ప్రతి బ్యాంక్ రుణాలు ఇచ్చే ముందు మీ సిబిల్ స్కోర్ ఎంత ఉంది అని చెక్ చేస్తాయి.

◆ **రుణం తీసుకోవాలంటే సిబిల్ స్కోర్ ఎందుకు ముఖ్యం?**

సిబిల్ స్కోరు మీ క్రెడిట్ చరిత్రను చూపిస్తుంది. మీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు రుణదాత ఆమోదం తెలిపే శాతం పెరుగుతుంది. ఈ సిబిల్ స్కోర్ గతంలో మీరు తీసుకున్న రుణాల తిరిగి చెల్లించడంలో ఎంత బాధ్యతగా ఉన్నారు అని చూపిస్తుంది. సిబిల్ స్కోర్ లో మినిమం స్కోర్ 300 కాగా అత్యదిక స్కోర్ 900గా ఉంటుంది. ఎంత ఎక్కువ స్కోర్ వస్తే మీకు రుణం పొందే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి. ఎంత తక్కువ స్కోర్ వస్తే.. మీ దరఖాస్తు చేసుకున్న లోన్ రిజెక్ట్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

మీ దరఖాస్తు ఆమోదం పొందాలంటే మీ క్రెడిట్ స్కోరు మాత్రమే ప్రమాణం కాదని గుర్తుంచుకోండి. మీకు నెలానెలా వచ్చే ఆదాయం, వేతనం ఎంత? ఆదాయంలోంచి వ్యయం పోగా మిగిలిన దాంట్లో తిరిగి రుణం చెల్లించే పరిస్థితి ఉందా లేదా? మీరు ఉంటున్న నగరం, అప్పులు ఏమైనా ఉన్నాయా అనే అంశాలన్నింటినీ బ్యాంకులు పరిశీలిస్తాయి.

◆ **వ్యక్తిగత రుణం కోసం ఎంత సిబిల్ స్కోర్ ఉండాలి?**

మీరు ఇంటి అవసరాల కోసం వ్యక్తిగత రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు బజాజ్ ఫిన్‌సర్వ్ వెల్లడించిన వివరాల ప్రకారం 720-750 మధ్య సిబిల్ స్కోర్ ఉంటే కానీ పర్సనల్ లోన్ మంజూరు చేయడం సులభం కాదు. అంతకంటే తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నట్టయితే, మీరు చేసుకున్న దరఖాస్తు తిరస్కరణకు గురవుతుంది లేదా సాధారణ స్థాయి వడ్డీ రేటు కంటే ఎక్కువ వడ్డీ రేటు వసూలు చేయడం జరుగుతుంది.

◆ **గృహ రుణం ఎంత సిబిల్ స్కోర్ ఉండాలి?**

బజాజ్ ఫిన్‌సర్వ్ వెల్లడించిన వివరాల ప్రకారం గృహ రుణం అనేది సురక్షితమైన లోన్, ఎందుకంటే మీరు కొనుగోలు చేస్తున్న ఇల్లు తాకట్టుగా పనిచేస్తుంది. అందువల్ల, మీ క్రెడిట్ స్కోరు 750 కన్నా తక్కువగా ఉన్నప్పటికీ గృహ రుణం పొందడం సాధ్యమవుతుంది. మీ క్రెడిట్ స్కోరు 650 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కూడా కొంతమంది రుణదాతలు గృహ రుణాలను మంజూరు చేస్తారు. అయితే వడ్డీరేటు ఎక్కువ విధించే అవకాశం ఉంటుంది అని మరిచిపోవద్దు.

## District COVID-19 Call Centers (24X7)

| Sl. No | District | Call Center Number |
|---|---|---|
| 1 | Srikakulam | 6300073203 |
| 2 | Vizianagaram | 08922-227950<br>9494914971 |
| 3 | Visakhapatnam | 0891-2501255, 0891-2501256, 0891-2501257 |
| 4 | East Godavari | 8842356196 |
| 5 | West Godavari | 18002331077 |
| 6 | Krishna | 9491058200 |
| 7 | Guntur | 0863-2271492 |
| 8 | Prakasam | 7729803162 |
| 9 | SPSR Nellore | 9618232115 |
| 10 | Chittoor | 9849902379 |
| 11 | YSR Kadapa | 08562-245259 |
| 12 | Anantapur | 08554-277434 |
| 13 | Kurnool | 9441300005 |

# షాపింగ్ కోసం వాట్సాప్

◆ **షాపింగ్ కోసం వాట్సాప్ అపాయింట్‌మెంట్.. రివార్డు పాయింట్లు కూడా**

న్యూఢిల్లీ: కస్టమర్ల సేఫ్టీ కోసం శాంసంగ్ సులువైన సౌకర్యాన్ని తీసుకొచ్చింది. కరోనా టైంలో షోరూమ్‌ల దగ్గర కస్టమర్ల క్యూ తొకిడిని తగ్గించేందుకు వీ కేర్ ప్రోగ్రాం కింద ఓ ఫీచర్‌ను తెచ్చింది. దాని పేరు 'షాప్ బై అపాయింట్‌మెంట్'.

శాంసంగ్ ప్రొడక్ట్స్ ఏవైనా కొనాలంటే ఇకపై కస్టమర్లు షోరూమ్ దగ్గర వేచిచూడాల్సిన అవసరం లేకుండా.. ముందుగా ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవచ్చు.

ముందుగా శాంసంగ్ షాప్ బై అపాయింట్‌మెంట్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దాని ప్రకారం.. కస్టమర్లకు దగ్గర్లో ఉన్న శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్‌లో ఫలానా తేదీ, ఫలానా టైంకి అపాయింట్‌మెంట్ ఇస్తారు. అంతేకాదు శాంసంగ్ స్మార్ట్ కేఫ్‌లలో అపాయింట్‌మెంట్ కోసం 9870494949 నెంబర్‌కు వాట్సాప్ చేసి.. కొన్ని స్టెప్స్ ఫాలో కావాలి. ఆ తర్వాత వాళ్లు అపాయింట్‌మెంట్ ఇచ్చే టైంకి షోరూంకి వెళ్లి.. ఎగ్జిక్యూటివ్‌తో నేరుగా ఇంటెరాక్ట్ అయ్యి కావాల్సిన ప్రొడక్ట్ గురించి తెలుసుకోవచ్చు. ఈ ఫీచర్ ద్వారా కస్టమర్ల మధ్య ఫిజికల్ డిస్టెన్స్ తేలికగా అమలు అవుతుందని కంపెనీ భావిస్తోంది. ఈ వాట్సాప్ చాట్‌బోట్ ద్వారా డివైజ్‌ల వివరాలు, లేటెస్ట్ ఆఫర్లు, దగ్గర్లోని స్టోర్‌ల వివరాలు తెలుసుకోవచ్చు. హెూం డెలివరీ, హెూం డెమో సర్వీసులను కస్టమర్లు అందుకోవచ్చు. అవసరమైన చెల్లింపులను డిజిటల్ పే ద్వారా చేయొచ్చు. ఈ-ఇన్‌వాయిస్‌లను వాట్సాప్ ద్వారానే పొందవచ్చు.

ఇక ఈ సర్వీస్‌ల ద్వారా ప్రొడక్టులను కొనే కస్టమర్లకు 1000 రూ. దాకా రివార్డు పాయింట్లు ఇస్తారు. ఈ పాయింట్లు శాంసంగ్ స్మార్ట్ క్లబ్ వాలెట్‌లో జమ అవుతుంది. ఈ సర్వీస్ ద్వారా గేలక్సీ ట్యాబ్స్, స్మార్ట్ వాచీలు, బడ్స్ మీద స్టూడెంట్స్‌కి స్పెషల్ డిస్కౌంట్ లభించనుంది. వీటితోపాటు అదనంగా రిఫరెల్ అడ్వాంటేజ్ ప్రోగ్రాం కింద ఆఫర్లు వర్తించే ఫోన్లపై రూ. 7500 రిఫరల్ బెనిఫిట్(రిఫరెన్స్ చేయడం ద్వారా) కస్టమర్లకు దక్కుతుంది.

# ఫేస్‌బుక్ - కొత్త ఫీచర్ గురించి తెలుసా?!

◆ **ఈ ఆప్షన్ తో యాడ్స్ డిస్‌ప్లే కావు**

◆ **ఫేస్‌బుక్ లో అందుబాటులోకి వచ్చిన ఫీచర్**

◆ **ఫేస్‌బుక్ బ్రౌజింగ్ హిస్టరీ సేఫ్**

ముంబై: గతేడాది ఫేస్‌బుక్ ప్రైవసీ ఫీచర్ ను అందుబాటులోకి తెచ్చింది. ఆఫ్ - ఫేస్‌బుక్ పేరుతో తెచ్చిన ఈ ఫీచర్ సాయంతో ఫేస్‌బుక్ లో యాప్స్, వెబ్ సైట్లు, థర్డ్ పార్టీ సైట్లు షేర్ చేసే డేటాను మీరు కంట్రోల్ చేయవచ్చు. ఆ ఆప్షన్ ను మీరు ఆన్ చేస్తే కంటెంట్ మీ ఫేస్ బుక్ లో డిస్‌ప్లే అవుతుంది. ఆ డేటా ను మీరు క్లియర్ చేసుకోవాలంటే చేసుకోవచ్చు. అదే ఆప్షన్ ఆఫ్ చేస్తే ఆ డేటా ఫేస్‌బుక్‌లో కనిపించదు. అంతేకాదు ఏ కంపెనీకి చెందిన యాడ్స్ ఫేస్‌బుక్‌లో కనిపించాలన్నా, లేదా బ్లాక్ చేయాలన్నా అంతా మీ చేతిలోనే ఉంటుంది. దీంతో పాటు మీరు ఫేస్‌బుక్‌లో ఏ కంటెంట్‌ను ఎక్కువగా చూస్తున్నారో థర్డ్ పార్టీ యాప్స్ సాయంతో తెలుసుకోవడం కష్టం.

**ఆఫ్-ఫేస్ బుక్ ఫీచర్ తో లాభం ఏంటి?**

ఫేస్‌బుక్ లో కొన్ని టూల్స్ ను వినియోగించి బిజినెస్ కు సంబంధించిన యాడ్స్, ప్రమోషన్, లేదంటే ఫేస్‌బుక్ యూజర్ వ్యక్తిగత డేటా తెలుసుకోవచ్చు. అయితే మీరు ఆఫ్ ఫేస్‌బుక్ టూల్ తో ఏఏ సంస్థలు మీకు బిజినెస్ రిలేటెడ్ కంటెంట్ ఇన్ఫర్మేషన్ షేర్ చేస్తున్నాయో తెలుసుకోవచ్చు. మరి ఈ టూల్ ను ఎలా వినియోగించుకోవాలో తెలుసుకుందాం.

**ఆఫ్-ఫేస్ బుక్ టూల్ ను ఎలా యాక్టివ్ చేసుకోవాలి?**

◆ముందుగా ఫేస్‌బుక్ సెట్టింగ్ అండ్ ప్రైవసీ ఆప్షన్ లోకి వెళ్లాలి.

◆ ఆ తరువాత సెట్టింగ్ పై క్లిక్ చేయండి.

◆ సెట్టింగ్ పై క్లిక్ చేసిన వెంటనే "యువర్ ఫేస్ బుక్ ఇన్ఫర్మేషన్ అనే ఆప్షన్ కనిపిస్తుంది.

◆ ఆ తరువాత ఆఫ్ ఫేస్‌బుక్ యాక్టివిటీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఇక్కడ నుండి మీరు మీ ఆఫ్ ఫేస్‌బుక్ టూల్ ని యూజ్ చేసి ఇక పై మీ ఫేస్‌బుక్‌లో ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలో డిసైడ్ చేయొచ్చు. అంతేకాదు మీరు ఫేస్‌బుక్ లో చూసిన కంటెంట్ హిస్టరీని డిలీట్ చేయొచ్చు.

**ఆఫ్ ఫేస్ బుక్ ఫీచర్ ను ఆపేస్తే ఏమవుతుంది?**

ఆఫ్ ఫేస్‌బుక్ ఫీచర్ ను ఆఫ్ చేస్తే వెబ్ సైట్లు, యాప్స్, ఇతర థర్డ్ పార్టీ టూల్స్ ఫేస్ బుక్ లో మీరు ఏ కంటెంట్ చూస్తున్నారో కనిపెట్టలేవు. ఫేస్‌బుక్ సైతం మీరు ఏం కంటెంట్ చూస్తున్నారో గుర్తించలేదు. దీంతో పాటు యాడ్స్ కూడా మీ ఫేస్ బుక్ లో డిస్ ప్లే కావు.

**మీరు యాపిల్ సంస్థ డివైజెస్ ను వినియోగిస్తున్నారా?**

అయితే ఇటీవల యాపిల్ సంస్థ %ఱూా% 14.5 అప్ డేట్ ను విడుదల చేసింది. దీని సాయంతో ఫేస్ బుక్ లో మీ వ్యక్తిగత సమాచారాన్ని, లేదంటే డిస్ ప్లే అవుతున్న పలు కంపెనీల యాడ్స్ , మీరు చూసే కంటెంట్‌ను వ్యాపారం నిమిత్తం ఇతర కంపెనీలకు షేర్ చేయడం అసాధ్యం అవుతుంది.

## బ్రాండెడ్ గృహాలదే బాజా

◆ మొత్తం విక్రయాలలో 22 శాతం లిస్టెడ్ కంపెనీలదే

◆ క్యూ2తో పోల్చితే క్యూ3లో 77 శాతం వృద్ధి

◆ అనరాక్ ప్రాపర్టీ కన్సల్టెన్స్ వెల్లడి

హైదరాబాద్: గృహ కొనుగోళ్లలో బ్రాండ్ మోగిపోతుంది. నాణ్యత, గడువులోగా నిర్మాణాల పూర్తి, ఆధునిక వసతుల కల్పన, రుణాల మంజూరులో ప్రాధాన్యత.. కారణాలేవైనా బ్రాండెడ్ నిర్మాణ సంస్థల గృహాలకు డిమాండ్ పెరిగింది. రెరా, జీఎస్టీ వంటి నిర్మాణాత్మక విధానాల అమలు తర్వాత వీటి ఆధిపత్యం పెరిగింది. లగ్జరీతో పాటు అఫర్డబుల్, మధ్య ఆదాయ విభాగాల గృహాలను నిర్మిస్తుండటంతో లిస్టెడ్, ప్రముఖ డెవలపర్ల విక్రయాలు ప్రతికూల సమయంలోనూ జోరుగా సాగుతున్నాయని అనరాక్ ప్రాపర్టీ కన్సల్టెన్స్ తెలిపింది.

**లిస్టెడ్, ప్రధాన కంపెనీలివే...**

◆ 8 లిస్టెడ్ కంపెనీలివే: బ్రిగేడ్, గోద్రెజ్ ప్రాపర్టీస్, కోల్టే%--%పాటిల్, మహీంద్రా లైఫ్‌స్పేసెస్, ఒబెరాయ్ రియాల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, పూర్వాంకర, శోభా.

◆ ప్రధాన కంపెనీలివే: మైహెూమ్ కన్‌స్ట్రక్షన్స్, అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్, అసెట్జ్ ప్రాపర్టీ, ఏటీఎస్ గ్రీన్, కాసాగ్రాండ్ బిల్డర్స్, కల్పతరు, లోధా గ్రూప్, పిరామల్ రియల్టీ, రన్వాల్ గ్రూప్, సలార్పూరియా సత్వా, శ్రీరామ్ ప్రాపర్టీస్, సిగ్నేచర్ గ్లోబల్, సన్‌టెక్ రియల్టీ, టాటా హౌసింగ్ డెవలపర్‌మెంట్ కో, షాపూర్జీ పల్లోంజీ గ్రూప్, వాధ్వా గ్రూప్, వీటీపీ రియల్టీ.

RAJADHANI CLASSFIED Ad. Call

9440662699 rajadhanivartalu.com

FACEBOOK.COM/RAJADHANIVARTALUDAILY

EDUCATION

◆ అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
◆ యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
◆ ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
◆ విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
◆ SRM University AP, Neerukonda, 0863-2429299
◆ Kallam Engineering College, Guntur 0863-2119726

VENDORS

◆ YSR Bahujana Sankchema Sangham, 6305479394
◆ సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
◆ Ravikant , IT consulting 9908188454
◆ Divya Wedding Cards Vijayawada, 0866-2479651
◆ Films-direction Firoz, 9246400125
◆ Video Shooting Hareesh, 9666643567
◆ NRI Insurence needs call Naveen at 6305479394
◆ Galisa S Real Estate Amaravati, 7288851163
◆ Madhu Graphics Designer Hyderabad 6303728907
◆ Ecommerce Consulting call Naveen, 9008640610

HOSPITALS

◆ Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
◆ డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
◆ అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యం.ఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
◆ Sastry Balm Ayur-Mangalagiri 7999959999
◆ Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
◆ A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

INSTITUTIONS

◆ జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
◆ ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
◆ ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
◆ APSSDC Helpline Tadepalli 8004252422
◆ ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
◆ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
◆ APNRT Helpline,Tadepalli 0863-2340678
◆ USA Smartdeals Gloves,masks, 2489965595
◆ శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
◆ పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
◆ ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
◆ సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
◆ ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
◆ Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

CHARITABLE

◆ Immanuel Church, Inavolu 9866777439
◆ రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
◆ Santiduta ministries Mangalagiri, 9110521321
◆ Gnanandam,Inavolu Church, 8790878542
◆ SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
◆ యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
◆ Design-Efliers & Letters Call Ram 9182147451

పెళ్లి పందిరి

◆ కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324

◆ జానీ మ్యారేజ్ లింక్స్
అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

NANI SWEETS
MANGALAGIRI
8374220220
9989229799

For all your DTP works call 940662699

# నారా లోకేష్ లేఖ

**రాజధాని వార్తలు, డెస్క్:** అమరావతి

గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ కు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రువర్యులు, ఎమ్మెల్సీ నారా లోకేష్ లేఖ...

ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అనుసరించిన డిజిటల్ వేల్యూషన్ పై అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తోన్న నేపథ్యంలో గవర్నర్ జోక్యం చేసుకొని న్యాయం చెయ్యాలి.

★ రాజ్యాంగబద్ధమైన సంస్థ ఏపీపీఎస్సీలో చోటు చేసుకుంటున్న పరిణామాల పై తక్షణమే గవర్నర్ దృష్టి సారించాలి.

★ గత రెండేళ్లలో నిబంధనలకు విరుద్ధంగా నియమింపబడిన కొంతమంది రాజకీయ వ్యక్తుల కారణంగా గ్రూప్-1 అభ్యర్థులు కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చింది.

★ 2018లో జారీ అయిన గ్రూప్ వన్ నోటిఫికేషన్ కు మెయిన్స్ రాత పరీక్ష గత ఏడాది డిసెంబర్ లో జరిగింది.

★ ఈ ఏడాది ఏప్రిల్ 28న ఫలితాలు ప్రకటించారు.

★ దాదాపు 7000 మంది అభ్యర్థుల్లో ఇంటర్వ్యూ రౌండ్‌కు స్పోర్ట్స్ కోటా తో కలిపి 340 మంది ఎంపికయ్యారు.

★ ఎలాంటి ముందస్తు అధ్యయనం లేకుండా డిజిటల్ వేల్యూషన్‌ని ఎంచుకోవటం అనేక విమర్శలకు తావిస్తోంది.

★ ఇటీవల గ్రూప్-1 అభ్యర్థులతో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో తమకి జరిగిన అన్యాయాన్ని అభ్యర్థులు వివరించారు.

★ యూపీఎస్సి పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు సైతం గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించలేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

★ డిసెంబర్ 31,2018 న ఇచ్చిన నోటిఫికేషన్ లో ఉన్న మార్గదర్శకాలకు విరుద్ధంగా డిజిటల్ వేల్యూషన్ ఎంచుకోవడం వలన వేలాది మంది అభ్యర్థులకు అన్యాయం జరిగింది.

★ అభ్యర్థులకు ఉన్న అనుమానాలను నివృత్తి చెయ్యాల్సింది పోగా సమాచార హక్కు చట్టం కింద ప్రశించిన అందరి అభ్యర్థులకు ఒకే సమాధానం ఇవ్వడం వలన ఏపీపీఎస్సీ పారదర్శకత ప్రశ్నార్థకంగా మారింది.

★ ఇంటర్వ్యూ కి సెలెక్ట్ అయిన అభ్యర్థుల పేర్లు,రోల్ నెంబర్లు విడుదల చెయ్యకపోవడం అవకతవకలు జరిగాయి అనడానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

★ మాన్యువల్ వేల్యూషన్ చేయడం కోసం రూపొందించిన జవాబు పత్రాలను డిజిటల్ పద్దతిలో చేయటం వల్ల అర్హులైన వారు నష్టపోయారు.

★ అభ్యర్థులంతా డిజిటల్ వేల్యూషన్‌కి సంబంధించిన సాంకేతికత %ూూా% పై శ్వేతపత్రాన్ని విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు.

★ గత టిడిపి ప్రభుత్వం గ్రూప్-1,2 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించింది.

★ కానీ ఈ ప్రభుత్వ హయాంలో తీసుకొన్న కొన్ని నిర్ణయాల వలన అవకతవకలు చోటుచేసుకున్నాయి.

★ ఏపీపీఎస్సీ ని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి ప్రతిష్టని దెబ్బతిస్తున్నారు.

★ మాన్యువల్ వేల్యూషన్ చేసి తమకు న్యాయం చెయ్యాలంటూ 300 మందికి పైగా అభ్యర్థులు హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.

★ ఫిర్యాదులు స్వీకరించేందుకు ఏపీపీఎస్సీ ఆసక్తి చూపించకపోవడం వలనే పరిస్థితి చేదాటింది.

★ రాష్ట్రానికి సేవ చెయ్యాలనే ఉద్దేశంతో ఎంతో కష్టపడి పరీక్షలు రాసిన అభ్యర్థులు ఆధారాలతో సహా చేస్తున్న ఆరోపణలు ఇవి.

★ స్కూల్ పరీక్షలు నిర్వహించి తీరుతాం అని చెబుతున్న ప్రభుత్వం కరోనా కారణంగా గ్రూప్-1 లో డిజిటల్ వేల్యూషన్ చెయ్యాల్సి వచ్చిందని చెప్పడం ద్వారా జరిగిన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుంది.

★ ఏపీపీఎస్సీ సభ్యులను నియమించే అధికారం ఉన్న మీరు తక్షణమే జోక్యం చేసుకొని అభ్యర్థుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించాలి.

★ సిట్టింగ్ జడ్జి తో న్యాయ విచారణ జరిపి అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి.

★ ఏపీపీఎస్సీ పై నిరుద్యోగ యువతకు తిరిగి నమ్మకం కలిగేలా ప్రక్షాళన చెయ్యాలి.

## సుందరయ్య సేవా సమితి

హెూం ఐసోలేషన్ లో ఉంటున్న కరోనా పాజిటివ్ పేషెంట్లకు 40 వ రోజు భోజనం పంపిణీ : సుందరయ్య సేవా సమితి ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణంలో హెూం ఐసోలేషన్ లో ఉంటున్న కరోనా పాజిటివ్ పేషెంట్లకు 40 వ రోజు ఉచితంగా భోజనం అందించటం జరిగింది. ఈ రోజు పేషెంట్లకు బిర్యాని రైస్, చికిన్, కట్టా, గోంగూర పచ్చడి, పెరుగు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, బూరగ వెంకటేశ్వర్లు, సోలా ముత్యాలరావు, కొట్టె కరుణ, దుర్గి కోదండరామయ్య, బిట్రా రామారావు, డోగిపర్తి యోహన్, బూరుగ కిట్టు తదితరులు పాల్గొన్నారు.

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu Call us: 94406 62699

# అమలు దశలో ఉన్న పెద్ద, అతి పెద్ద ప్రాజెక్టులు

**Annexure -2 - Large & Mega Projects Under Implementation (Jun 2019 – May 2021)**

| # | District | Name of Project | Sector | Committed Investment | Committed Employment |
|---|---|---|---|---|---|
| 1 | Chittoor | SriKalahasti Pipes Pvt. Ltd. (Previously Lanco Ferro Ltd.) | Basic Metals & Alloy Industries | 596.35 | 2,100 |
| 2 | Chittoor | panasonic Life Solutions India pvt .ltd | Electrical & Electronics | 294.60 | 600 |
| 3 | Prakasam | Midwest Granite Private Limited | Non Metallic Mineral | 521.60 | 344 |
| 4 | Visakhapatnam | ATC Tires AP Pvt. Ltd. | Rubber, Plastics, Petroleum & Coal Tar Products | 1750.00 | 2,000 |
| 5 | Chittoor | Linde India Limited | Other Industries | 500.00 | 600 |
| 6 | Visakhapatnam | Sneha Pharma Chem Private Ltd. | Bulk Drugs, Pharmaceutical | 18.00 | 100 |
| 7 | Visakhapatnam | Sanvira Chemicals and Engineering Pvt ltd. | Non Metallic Mineral | 17.00 | 25 |
| 8 | Anantapur | Grob Machine Tools | Machinery and Equipment Manufactures | 260.00 | 300 |
| 9 | Kurnool | JairajIspat Ltd. | Basic Metals & Alloy Industries | 2960.00 | 1,100 |
| 10 | Kurnool | Ramco Cements Ltd. | Non Metallic Mineral | 1200.00 | 1,000 |
| 11 | S.P.S Nellore | ReddsonSeaamless Pipes Private Ltd. | Basic Metals & Alloy Industries | 400.00 | 500 |
| 12 | Multi District | Walmart India Private Limited | Other Industries | 750.00 | 30,000 |
| 13 | Visakhapatnam | Indian Oil Corporation Ltd. | Chemical & Petro Chemicals | 485.00 | 4,900 |
| 14 | S.P.S Nellore | Delta BioPharmaPvt. Ltd. | Bulk Drugs, Pharmaceutical | 44.00 | 105 |
| 15 | Chittoor | Shri Lakshmi Agro | Food, Agro, Marine Products | 100.00 | 500 |
| 16 | Visakhapatnam | Yama Ribbons And Bows Co., Ltd | Textiles and Textile Related Industries | 100.00 | 800 |
| 17 | Visakhapatnam | Kansai Nerolac Paints Limited | Other Industries | 510.00 | 1,200 |
| 18 | Krishna | Rpj Agro Equipments Limited | Machinery and Equipment Manufactures | 108.00 | 1,640 |
| 19 | Visakhapatnam | Sanvira Industries | Chemical & Petro Chemicals | 300.00 | 400 |
| 20 | Guntur | Venkata Siva Pravathi Spinning Mills Private Limited | Textiles and Textile Related Industries | 120.00 | 350 |
| 21 | West Godavari | Decovit Ceramics (P) Ltd | Glass & Ceramics | 50.00 | 200 |
| 22 | S.P.S Nellore | Ultramarine & Pigments Ltd. | Chemical & Petro Chemicals | 80.00 | 250 |
| 23 | West Godavari | Surya Spray Dry Technologies Private Limited | Chemical & Petro Chemicals | 15.00 | 100 |
| 24 | Chittoor | IndoSpace | Other Industries | 200.00 | 200 |
| 25 | West Godavari | Sanvi Vitrified Private Limited | Other Industries | 30.00 | 60 |
| 26 | Chittoor | NGC TRANSMISSION CHENNAI PVT.LTD . | Auto Components | 156.40 | 116 |
| 27 | Srikakulam | Hyacinths Pharma Private Ltd.,Sancham,Ranasthalam | Bulk Drugs, Pharmaceutical | 150.00 | 800 |
| 28 | S.P.S.R. Nellore | AP Power Development Company Ltd., | Power Generation | 7942.00 | 450 |
| 29 | Visakhapatnam | Saint-Gobain India Private Limited | Non Metallic Mineral | 2000.00 | 1,300 |
| 30 | Visakhapatnam | Chettinad Cement Corporation Pvt. Ltd. - Vizag Grinding Unit | Non Metallic Mineral | 150.00 | 210 |
| 31 | Srikakulam | East Coast Energy Pvt. Ltd.,Kotabommali | Power Generation | 8580.00 | 1,620 |
| 32 | Krishna | Darwin Pharma Private Ltd. | Bulk Drugs, Pharmaceutical | 11.00 | 30 |
| 33 | Guntur | Satya Deva Organics (P) Ltd. | Bulk Drugs, Pharmaceutical | 12.80 | 42 |
| 34 | S.P.S Nellore | Sai Himaja Aero Blocks | Non Metallic Mineral | 250.00 | 1,500 |
| 35 | Kurnool | Jain Irrigation Systems Ltd. | Food, Agro, Marine Products | 365.00 | 3,550 |
| 36 | East Godavari | Satya Spintex India Private Ltd. | Textiles and Textile Related Industries | 20.20 | 40 |
| 37 | East Godavari | Grasim Industries Ltd. | Chemical & Petro Chemicals | 750.00 | 3,000 |
| 38 | Visakhapatnam | Andhra Sugars Ltd. | Bulk Drugs, Pharmaceutical | 13.00 | 50 |
| 39 | Guntur | Guntur Textile Park Pvt Ltd | Industrial Park | 420.00 | 2,960 |
| 40 | S.P.S Nellore | Tarakeswara Textile Park Pvt. Ltd. | Industrial Park | 337.00 | 2,200 |
| 41 | Krishna | Rome Switches (P) Ltd | Other Industries | 200.00 | 250 |
| 42 | West Godavari | MICH Pharma | Bulk Drugs, Pharmaceutical | 10.00 | 70 |
| 43 | Krishna | Resins & Allied Products | Defence and Aero | 100.00 | 300 |
| 44 | West Godavari | SVR Spinning Mills (P) Ltd | Textiles and Textile Related Industries | 25.00 | 250 |
| 45 | Chittoor | DIXON TECHNOLOGIES (INDIA) LIMITED. | Machinery and Equipment Manufactures | 65.94 | 169 |
| 46 | Chittoor | HAMILTON HOUSEWARES PRIVATE LIMITED | Other Industries | 42.25 | 450 |
| 47 | Chittoor | Sieyuan Electric (India)Private Limited | Electrical & Electronics | 65.00 | 42 |
| 48 | Visakhapatnam | Lansum Properties LLP | Engineering | 100.00 | 525 |
| 49 | East Godavari | Sri Lalitha Enterprises Industries Pvt Ltd | Food, Agro, Marine Products | 71.00 | 175 |
| 50 | Chittoor | THK India Pvt. Ltd. | Engineering | 502.00 | 400 |
| 51 | Visakhapatnam | Imerys Aluminates (Formerly Kerneos India Aluminate Technologies Private Ltd.) | Bulk Drugs, Pharmaceutical | 149.15 | 63 |
| 52 | Visakhapatnam | Avanti Feeds Ltd. | Food, Agro, Marine Products | 28.00 | 100 |
| 53 | Vizianagaram | Carbon Resources Private Ltd. | Chemical & Petro Chemicals | 50.00 | 40 |
| 54 | Prakasam | Srinivasa Farms Private Ltd. | Food, Agro, Marine Products | 250.00 | 2,000 |
| 55 | Visakhapatnam | Sipra LabsÂ Ltd. | Bulk Drugs, Pharmaceutical | 45.00 | 200 |
| 56 | S.P.S Nellore | Container Corporation of India Ltd. | Industrial Park | 150.00 | 610 |
| 57 | Chittoor | TCI | Other Industries | 30.00 | 150 |
| 58 | Visakhapatnam | Rushil Decor Limited | Food, Agro, Marine Products | 559.00 | 630 |
| 59 | Chittoor | Nava Quality Foods Pvt Ltd | Food, Agro, Marine Products | 75.00 | 1,500 |
| 60 | Visakhapatnam | Rain CII Carbon (VIZAG) Limited | Chemical & Petro Chemicals | 750.00 | 850 |
| 61 | Visakhapatnam | Siriman Chemicals India Private limited | Chemical & Petro Chemicals | 300.00 | 400 |
| 62 | Krishna | Mylan Pharmaceuticals Private Ltd. | Bulk Drugs, Pharmaceutical | 250.00 | 500 |
| TOTAL | | | | 36384.29 | 76916 |

# పరిశీలన దశలో ఉన్న యాక్టీవ్ ప్రాజెక్టులు

**Annexure 3 - List of projects under Active Consideration**

| # | NAME OF COMPANY | ACTIVITY | LOCATION | INVESTMENT – (INR Cr) | DIRECT EMPLOYMENT |
|---|---|---|---|---|---|
| 1 | Srikalahasti Pipes Pvt Ltd | Ductile Iron Pipes | ChindepalliIP,Chittoor | 631 | 1570 |
| 2 | Grasim Industries Ltd | Caustic Soda | Balabhadrapuram, East Godavari | 2742 | 1300 |
| 3 | CRRC Corporation Ltd | Metro Railway Coaches | Sri City IP, Chittoor | 614 | 550 |
| 4 | StumppSchuele&Somappa Casings Pvt Ltd | Ammunition Manufacturing | Nyamaddala,Anantapuram | 587 | 220 |
| 5 | Greenlam South Ltd | Wood-based particle board | Naidupeta IP, SPSR Nellore | 595 | 400 |
| 6 | Pitti Rail and Engineering | Custom Engineering Components | MIH, Kopparthy | 401 | 2,000 |
| 7 | Srikalahasti Pvt Ltd | Ductile Iron pipes | Chindepalli IP, Chittoor | 631 | 2,100 |
| 8 | Gold Plus glass Industry | Float glass and Solar Glass | Kosalanagaram, Chittoor | 2,477 | 2,000 |
| 9 | Greentech Industries | Steel and Iron Castings | APSEZ Naidupeta, Nellore | 750 | 2,700 |
| 10 | Century Ply | MDF, Plywood | Atmakuru, Nellore | 840 | 2,266 |
| 11 | Ammayapper Textiles | Denim Garments | Nindra (M), Chittoor | 29 | 2,304 |
| 12 | Teejay India | Weft Knitted Fabric | Brandix, Vizag | 200 | 500 |
| 13 | Capital Business Park | Retail Trading hub | Tadepalli, Guntur | 194 | 5,000 |
| 14 | FITZ furniture & interior trade zone | Retail Furniture Market place | Amaravati | 250 | 5,000 |
| 15 | Nilkamal Ltd | Furniture | MIH, Kopparthy | 486 | 2,030 |
| 16 | Jindal Steel | Steel | Chilakur (M), Nellore | 7,500 | 2,500 |
| 17 | Walsin Electronics | Bare-PCB | EMC-II | 734 | 1026 |
| 18 | Tecchren Batteries | Lithium-ion Battery | YSR EMC | 446 | 200 |
| 19 | Wingtech Mobile Communications Pvt. Ltd | Mobile Manufacturing | EMC-I | 1,031 | 10,098 |
| 20 | Daikin Air Conditioners | Air Conditioners | Sri City | 500 | 1,500 |
| 21 | ZhuaiCosmx | Lithium-ion battery | Sri City | 700 | 500 |
| Total | | | | 22,338 | 45,764 |

# చర్చల దశలో ఉన్న యాక్టీవ్ ప్రాజెక్టులు

**Annexure –4 - Project Proponents evinced interest to set up projects in the state and which are under active discussion stage**

| S.No. | Name of the Project | Activity | Invest ( in Cr.) (Approx) | Emp |
|---|---|---|---|---|
| 1. | M/s. Hyundai Steels | Steel | 42000 | 6000 |
| 2. | M/s. POSCO | Steel | 30000 | 6000 |
| 3. | M/s. JSW Steels | Steel | 12000 | |
| 4. | M/s. Tsingshan Holdings | Steel | 12000 | 10000 |
| 5 | M/s. Reliance Prolific Trades, EMC Tirupathi | Mobility Devices | 213 | 3750 |
| 6. | M/s. Panasonic | Electronics | 1000 | 3000 |
| 7. | M/s. Phillips Carbon | Carbon Black | 600 | 500 |
| 8. | S S Tech India Pvt Ltd (TydocAgritech) | Bio Stimulants | 480 | 2050 |
| 9 | First Garment Pvt Ltd | Garnents | 108 | 5181 |
| 10 | ATPL | Garnents | 34 | 2304 |
| 11 | BadveEngineeering Ltd | Auto components | 580 | 260 |
| 12 | Kannappa group | EV & Body Building | 200 | 4000 |
| 13 | Allana Group | Food Processing | 160 | 750 |
| 14 | Aditya Birla Group | VSF Project | 500 | 700 |
| 15 | ACG World | Capsules and Chemical Intermediaries | 200 | 400 |
| 16 | M/s Voltas Limited EMC-II, | Air Conditioners | 600 | 1680 |
| 17 | M/s Patanjali Ayurved Limited | Food and Herbal products | 500 | 500 |
| 18 | M/s CosMx India | Electronics (Li Battery) | 700 | 500 |
| 19 | M/s CETC – Phase 2 expansion | Electronics (Solar Panels) | 1800 | 300 |
| 20 | M/s Perfect Day Foods | Dairy and Foods | 2100 | 1000 |
| 21 | M/s Amphenol Advanced Sensors | Medica Devices | 20 | 100 |
| 22 | M/s Veera Vahana Udyog | Bus Manufacturing | 1000 | 3000 |
| 23 | M/s Premier Explosives | Solid Propellant | 300 | 3000 |
| 24 | M/s Aurobindo Pharma | Pharma | 2000 | 4000 |
| 25 | M/s KIA Motors Expansion | Auto | 400 | 200 |
| 26 | M/s Tata Cofee | Food Processing | 350 | 500 |
| 27 | M/s Changan Auto | Automobiles | 5000 | 5000 |
| 28 | M/s Benli | Auto components | 150 | 300 |
| 29 | M/s Autoliv | Auto components | 400 | 500 |
| 30 | M/s. Anitha Healthcare | Production of Parenthrals (IV Fluids) | 44 | 450 |
| 31 | M/s. Lorven Biologics Private Limited | Healthcare and Nutritional Products | 400 | 700 |
| 32 | M/s. NCEPL | Wood Biochar/Activated Carbon Mfg | 700 | 400 |
| 33 | M/s. SVK Laboratories Pvt. Ltd | Bulk Drugs, Drug Intermediates & Fine chemicals | 95 | 300 |
| 34 | M/s. TAPCI | Pharma MSME Cluster | 5000 | 30,000 |
| 35 | M/s. Vaarnika Bio Sciences Pvt Ltd | pharmaceutical Reference Materials like Drug Working Standards, Drug Impurity, Metabolites | 50 | 200 |
| 36 | M/s. Senses | Eye care formulations unit | 53 | 200 |
| 37 | M/s. Malola Biologicals | Human Insulin, Hormone manufacturing | 20 | 50 |
| 38 | M/s. Ansell | Medical Gloves | 75 | 400 |
| 39 | M/s. Ambattur Industrial Estate Manufacturing Association | MSME Cluster | 940 | 11000 |
| 40 | M/s Renew Power | Solar PV Manufacturing | 1000 | 1200 |
| 41 | M/s. Applied Material Inc | Semi Conductors | TBD | TBD |
| 42 | M/s. Takeda India | Vaccines and Biologicals | TBD | TBD |
| 43 | M/.s Lava International | Mobile Components | TBD | TBD |
| 44 | M/s. Apple Inc | Mobile Components | TBD | TBD |
| 45 | M/s. Mondelez | Processed Foods | 200 | TBD |
| 47 | M/s. Laurel Pharma Labs | Ointments, creams, syrups, injection | TBD | TBD |
| 48 | M/s. Haier India | Industrial Park | 1100 | 2000 |
| 49 | M/s. IFB Industries | Home appliances | 500 | 3000 |
| Grand Total | | | 1,25,572 | 1,15,375 |

## నల్లగా ఆంటీలా ఉన్నివంటూ ట్రోల్ చేశారు: ప్రియమణి

ఇటీవల కాలంలో స్టార్ హీరోయిన్ల నుంచి సాధారణ నటీమణుల వరకు చాలా మంది ట్రోల్స్ బారిన పడుతున్నారు. ఇప్పటికే స్టార్ హీరోయిన్, అక్కినేని కోడలు సమంత సైతం ట్రోల్స్‌ను ఎదుర్కొన్నానని, అవి చూసి నిద్రలేని రాత్రలు గడిపానంటూ ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో నటి ప్రియమణి కూడా చేరారు. ఇటీవల ఆమె నటించిన 'ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్' సూపర్ సక్సెస్‌ను అందుకుంది. ప్రస్తుతం ఆ విజయాన్ని ఆస్వాదిస్తున్న ప్రియమణి ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

ఈ క్రమంలో తను ట్రోల్స్ బారిన పడినట్లు చెప్పారు. ఆమె మాట్లాడుతూ.. నల్లగా ఆంటీలా ఉన్నివంటూ కొంతమంది ఘోరమైన కామెంట్స్ చేశారని తనకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకున్నారు. 'ఒకసారి నేను మేకప్ లేకుండా ఒక పోస్టు పెట్టాను. అది చూసి కొంతమంది




నువ్వు మేకప్‌తోనే చూడటానికి బాగుంటావని, లేదంటే ఆంటీలా కనబడుతున్నివు అన్నారు. మరికొందరేమో నల్లగా ఉన్నినని, వయసైయిపోయింది అంటు కామెంట్స్ చేశారు' అని చెప్పుకొచ్చారు. ఇక ఆ ట్రోల్స్‌పై స్పందిస్తూ.. 'నేను నల్లగా ఉంటే ఏంటి అది నాకు ప్రాబ్లం కాదు. మేకప్ నాకు ఎప్పుడు వేసుకోవాలనిపిస్తే అప్పుడు వేసుకుంటాను.

కేవలం షూటింగ్ కోసం మాత్రమే మేకప్ వాడతారు. మిగతా సమయంలో అసలు వాడను. ఎందుకు మేకప్ వేసుకోవాలి? ఇది నేను నాలా ఉంటాను అదే నాకు సౌకర్యం' అంటూ ట్రోల్స్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. అలాగే 'లావు అయ్యానని, ఆంటీలా కనిపిస్తున్నాను అన్నారు. ఎవరికైనా వయసైపోతుంది. రేపు మీకు కూడా. నేను నమ్మేది ఒకటే వయసురిత్యా వచ్చే మార్పులను ప్రతి ఒక్కరు అంగీకరించాల్సిందే' అంటూ ఆమె చురకలు అంటించారు. ఇక తన భర్త ముస్తఫా రాజ్ కూడా తనని ఎప్పుడు మేకప్ వేసుకోవాలని, మంచిగా కనిపించాలని, ప్లజంట్‌గా ఉండాలని చెబుతూంటాడని, కొన్ని సార్లు ఇది సరైనదే అనిపించిన మరికొన్ని సార్లు ఇతరుల కోసం మన వ్యక్తిత్వాన్ని ఎందుకు మార్చుకోవాలి అనుకుంటానని ఆమె చెప్పారు

## సమంతకు నెట్‌ఫ్లిక్స్ భారీ ఆఫర్.. వైరల్ అవుతోన్న రెమ్యునరేషన్!

పరిశ్రమలో అక్కినేని కోడలు సమంత క్రేజ్ గురించి పత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రస్తుతం టాలీవుడ్ హీరోయిన్స్ కంటే అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటూ వరుసగా ఆఫర్లు అందిపుచ్చుకుంటోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సరైన సమయంలో డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టిన సామ్ 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్‌తో డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టింది. తాజాగా మరో దిగ్గజ ఓటీటీ సంస్థ సమంతకు భారీ ఆఫర్‌ను ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సమంత సినిమాలు బాగా మార్కెట్ చేస్తున్నాయి. దీని దృష్ట్యా నెట్‌ఫ్లిక్స్ ఆమెతో ఓ వెబ్ సిరీస్ చేయడానికి ప్లాన్ చేస్తోందట. ఇందుకు గాను సమంతకు ఏకంగా 8 కోట్ల రెమ్యూనరేషన్ ఇవ్వడానికి సిద్ధమైనట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది.



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com